ఘనంగా వివేకానంద జయంతి

- నివాళులర్పించిన నాయకులు
- జాతీయ యువజనోత్సవంలో పాల్గొన్న యువకులు, నేతలు


తాండూర్: సేవాజ్యోతిలో వివేకానంద జయంతి నిర్వహిస్తున్న నిర్వాహకులు

మంచిర్యాల అర్బన్: కాలేజ్ రోడ్‌లో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న డీవైఎస్వో శ్రీకాంత్‌రెడ్డి, యువకులు

తాండూర్, జనవరి 12 : మండల కేంద్రంలోని సేవాజ్యోతి శరణాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాజ్యోతి విద్యార్థి సహ సేవా ప్రముఖ్ సర్వమాధవజిత్, శంకర్, శ్యాం, సాయికుమార్, లక్ష్మి, నిర్వాహకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, జనవరి 12 : పట్టణంలో నేషనల్ యూత్ డే వేడుకలను జిల్లా యువజన, క్రీడల శాఖ, యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాలేజ్ రోడ్‌లో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎస్వో శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, జనవరి 12: పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో మున్సిపల్ చైర్మన్ కాంతయ్య వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో శివ సాయి గణేశ్ సేవాసమితి అధ్యక్షుడు శ్రీరామమూర్తి, పురోహితుడు వినోద్ శర్మ, ప్రధానాచార్యుడు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు.

జన్నారం, జనవరి 12 : పొనకల్‌కు చెందిన స్నేహ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు రమేశ్, కృష్ణ, ప్రశాంత్, ప్రవీణ్, శివకుమార్, సురేశ్,రాజ్‌కుమార్,ఆదిత్య, అనిల్ పాల్గొన్నారు.

కాసిపేట, జనవరి 12 : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైతన్య వేదిక అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాపు, సలహాదారులు భీమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జనవరి 12: భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుని అడుగుజాడల్లో యువత నడవాలని ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అకాడమీ కో ఆర్డినటేటర్లు గోపాల్, శ్రీలత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు శంకర్, రేష్మా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, సిబ్బంది ఉన్నారు.

మంచిర్యాల ఏసీసీ, జనవరి 12: మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి, చైర్మన్ భాస్కర్ రెడ్డి, రక్త నిధి సిబ్బంది మణికంఠ, తిరుపతి రక్తదానం చేశారు. తలసేమియా చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ మాధవి, సంధ్య, శైలజ, వీఆర్వో రాజేశ్, వేణు, కౌసల్య, లక్ష్మి పాల్గొన్నారు.

అయోధ్య రాముడు బీజేపీ సొంతం కాదు

- ప్రపంచంలోని అందరి హిందువుల ఆరాధ్య దైవం
- ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మాట్లాడుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు

మంచిర్యాల అర్బన్, జనవరి 12 : అయోధ్యలోని శ్రీరాముడు అందరి వాడని, బీజేపీకే సొంతం కాదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ శ్రీరాముడి పేరుతో ఓట్ల రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రపంచంలోని హిందువులందరూ శ్రీరాముడిని ఆరాధిస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హిందువులు, శ్రీరాముడికి వ్యతిరేకమని బీజేపీ ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విగ్రహాల ప్రాణప్రతిష్ఠకు ముందు అక్షింతలను పంచడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే హిందూ దేవాలయాల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ఓటమి ఖాయమని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని చెప్పారు. నస్పూర్ మున్సిపల్లో అవిశ్వాసం పెట్టి నెగ్గిన కాంగ్రెస్ కౌన్సిలర్లను అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

మంచిర్యాల అర్బన్, జనవరి 12 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు అన్నారు. శుక్రవారం పాత మంచిర్యాల మున్సిపల్ క్రీడా మైదానంలో తూముల భీమయ్య ట్రస్ట్ సహకారంతో కోల చాంద్‌గౌడ్ – పులి యశ్వంత్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడామైదానాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మంచిర్యాల పట్టణాధ్యక్షుడు నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, ఓఎంఎస్సీ గౌరవాధ్యక్షుడు నరేశ్, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, విండో డైరెక్టర్ వెంకటేశ్, ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

లాభసాటి పంటలపై రైతుల మొగ్గు

- వేల ఎకరాల్లో ఆడ, మగ వరి రకం సాగు
- అధిక దిగుబడి, ఆదాయం

నాటు వేసిన మేల్, ఫిమేల్ వరి పొలం

నెన్నెల, జనవరి12: మారుమూల పల్లెల్లో రైతులు లాభసాటి పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. కార్పొరేట్ కంపెనీలతో టయప్ మేల్, ఫిమేల్ వరి సాగు చేస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో రెండు వేల ఎకరాలకు పైగా ఈ వరి సాగు చేస్తున్నారు. ఆడ, మగ వరి సాగు చేస్తే అధిక లాభం వస్తుందని రైతులు అంటున్నారు. క్వింటాల్ ఆడ రకం ధాన్యం రూ.9500, మగ ధాన్యం రకానికి క్వింటాల్‌కు రూ. 1500 వరకు చెల్లిస్తున్నారు. జిల్లాలోని నెన్నెల, బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, తాండూర్, జైపూర్ , భీమారం మండలాల్లో ప్రతి ఏటా రెండు వేల ఎకరాలకు పైగా మేల్, ఫీమేల్ వరి సాగు చేస్తున్నారు. నీరు, 24 గంటల కరెంటు సౌకర్యం ఉన్న రైతులు విత్తన వరి సాగుకు ముందుకు వస్తున్నారు. దీనికోసం రైతులు కంపెనీలతో ముందస్తు అగ్రిమెంట్ చేసుకుంటున్నారు. విత్తనం వేసినప్పటినుంచి కోత కోసే వరకు కంపెనీల సూచనలు పాటించాల్సి ఉంటుంది. ఏ మాత్రం పొరపాటు జరిగినా రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుంది. కాగా సీడ్ కంపెనీలే రైతులకు ఎరువులు, విత్తనాలు అందిస్తాయి.

సాధారణ వరి కన్నా మేలు..

సాధారణ వరి సాగుకన్నా ఈ మేల్, ఫిమేల్ వరి సాగు ఎంతో లాభమని రైతులు పేర్కొంటున్నారు. ఎకరం సాధారణ వరి సాగు చేస్తే 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. దొడ్డు రకానికి క్వింటాల్‌కు రూ.2100 ,సన్నరకాలకు రూ.2800 వరకు ధర ఉంది. ఫిమేల్ రకం ఎకరాకు 20 క్వింటాళ్లు, మేల్ రకం 5నుంచి 6 క్వింటాళ్లు వస్తుంది. ఫిమేల్ రకానికి రూ.లక్షా 70 వేల వరకు మేల్ రకానికి 8 వేల వరకు ఆదాయం వస్తుంది. పెద్ద మొత్తంలో ఆదాయం రావడంతో రైతులు ముందుకొస్తున్నారు.

సాగు కష్టమే అయినా ..

సాధారణ వరికన్నా ఈ సాగు కొంత కష్టమే అయినప్పటికీ ఆదాయం అధికంగా రావడంతో రైతులు ముందుకు వస్తున్నారు. సాగు విధానం పూర్తిగా కంపెనీల చేతుల్లో ఉండడంతో వారు చెప్పినట్లే సాగు చేయాల్సి వస్తుంది. విత్తనం మొదలుకొని కోత కోసే వరకు అన్నిరకాలుగా రైతులు సంబంధిత కంపెనీల ఫీల్డ్ సిబ్బంది సూచనల ప్రకారం నడుచుకోవాలి. విత్తనం వేయడం, నైపుణ్యం గల కూలీలతో ఆడ, మగ వరి నాట్లు వేర్వేరుగా వేయాల్సి ఉంటుంది. కొలతల ప్రకారం నాటు వేసి, పూతకు వచ్చిన తర్వాత పరపరాగ సంపర్కం చేయాలి. తాడుతో పూతను ఆటు ఇటు పలు సార్లు కలియ తిప్పాలి. కోతకు వచ్చిన తర్వాత మేల్ రకాన్ని ముందుగా కోసి ప్రత్యేకంగా కుప్పలు వేయాలి. ఆ తర్వాతనే ఆడ రకాన్ని ప్రత్యేకంగా నూర్పిడి చేసి భద్రపర్చాలి.

సబ్బులు, నూనెలు అందించాలని వినతి

మంచిర్యాలటౌన్, జనవరి 12: మంచిర్యాల మున్సిపాలిటీలో పారిశుధ్యం, నీటిసరఫరా, విద్యుత్ విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 345 మందికి గతేడాది నుంచి రావాల్సిన సబ్బులు, నూనెలు, చెప్పులు, యూనిఫాం అందించాలని కోరుతూ తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌తేజ, జిల్లా ముఖ్య సలహాదారు బానేశ్, గౌరవాధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలపై అవగాహన

వేమనపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మయ్య

వేమనపల్లి, జనవరి 12 : వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మయ్య మాట్లాడుతూ 2024–25 సంవత్సరానికి గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఈ నెల 17నుంచి 20 వరకు గ్రామాల్లో ప్రణాళికలపై గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 17న బుయ్యారం, జిల్లెడ, సూరారం, నాగారం, 18న కల్లెంపల్లి, సుంపుటం, దన్నాపూర్, రాజారం, 19న గొర్లపల్లి, చామనపల్లి, ముల్కలపేట, 20న క్యాతనపల్లి, వేమనపల్లి, నీల్వాయి తదితర గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మధు, శ్రీనివాస్, సదానందం, తహసీల్దార్ సదానందం, ఎంపీవో బాపురావు, డాక్టర్ రాకేశ్, పశువైద్యాధికారి అరుణారాణి, విద్యుత్ ఏఈ దీక్షిత్, ఏపీవో సత్యప్రసాద్, ఏపీఎం ఉమారాణి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, హెల్త్‌అసిస్టెంట్ బాపు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, జనవరి 12: ఎంపీపీ కార్యాలయంలో గ్రామ సభలపై పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏవో అంజిత్‌కుమార్, ఏఈ శిరీష, పీఆర్ఏఈ విక్రం పాల్గొన్నారు.

కాసిపేట, జనవరి 12 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అలీం సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సరీలు, పారిశుధ్యం, ప్రజాపాలనపై చర్చించి పలు సూచనలు చేశారు. ఎంపీవో నాగరాజు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోషణ్ అభియాన్

రాజీవ్‌నగర్ - 1 అంగన్ వాడీ కేంద్రంలో సీమంతాలు చేస్తున్న అంగన్ వాడీ సిబ్బంది

మంచిర్యాల అర్బన్, జనవరి 12 : పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అశోక్ రోడ్ సెక్టార్‌లోని రాజీవ్ నగర్– 1 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ రమ, సతీశ్, ఆర్పీ స్వప్నిక, అంగన్ వాడీ టీచర్లు షరీఫా, మాధవి, ఆయా సరోజ పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

మంచిర్యాల అర్బన్, జనవరి 12 : న్యాయ వ్యవస్థలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం బీసీలుండగా న్యాయవ్యవస్థలో రెండు శాతం మాత్రమే ఉన్నారన్నారు. 2018 నుంచి 604 మంది వివిధ హైకోర్టుల్లో న్యాయమూర్తులుగా నియమిస్తే వారిలో 72 మంది మాత్రమే బీసీలున్నారని, సుప్రీంకోర్టులో ఇప్పటి వరకు 690 మంది జడ్జిలుంటే ఒక్కరు కూడా బీసీలు లేరన్నారు. బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, అసంఘటిత కార్మికుల రాష్ట్ర నాయకుడు జైపాల్‌సింగ్, బీసీ సంఘాల నాయకులు రాములు, కుమార్, లచ్చన్న, శ్రీనివాస్, శేఖర్, రాజశేఖర్, మహేందర్, చంద్రమౌళి, రాజేశం, భిక్షపతి పాల్గొన్నారు.

డీసీఎంఎస్ అక్రమాలపై విచారణ

తాండూర్, జనవరి 12 : తాండూరు మండల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ పాయింట్ ఏర్పాటుపై జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టారు. సంఘం ఆధ్వర్యంలోని డైరెక్టర్ల తీర్మానం లేకపోవడంతో పాటు సొంత నిర్ణయంతో డీసీఎంఎస్ పాయింట్ ఏర్పాటుకు ఎన్‌వోసీ ఇవ్వడంపై జిల్లా కోపరేటివ్ అధికారితో పాటు హైదరాబాద్‌లోని కోఆపరేటివ్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీంతో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సందీప్ శుక్రవారం తాండూరులోని సంఘ కార్యాలయంలో విచారణ చేపట్టారు. సమావేశాలకు సంబంధించిన మినిట్స్ రిజిస్టర్‌తో పాటు ఇతర వివరాలను సెక్రటరీ శ్రీనివాస్‌తో పాటు డైరెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

కనుల పండువగా అక్షింతల శోభాయాత్ర

మందమర్రి, జనవరి 12: గద్దరాగడి అమ్మ గార్డెన్ మంజునాథ హిల్స్ కాలనీలో శుక్రవారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర పూజిత అక్షింతల శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని ఆలయ ప్రారంభం రోజున కాలనీలోని ప్రతి ఇంటిపై శ్రీరాముని జెండాను ఎగుర వేయాలని కోరారు.

అవార్డుకు ఎంపికవడం అభినందనీయం

నస్పూర్,జనవరి 12 : ఏరువాక వ్యవసాయ వార్షిక అవార్డుకు జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు రమేశ్‌కుమార్ ఎంపికవడం అభినందనీయమని కలెక్టర్ బదావత్‌సంతోష్ కొనియాడారు. శుక్రవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో రమేశ్‌కుమార్‌కు మొక్కను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యవసాయ కళాశాలలు, వ్యవసాయ కంపెనీలు, పాత్రికేయులు, అగ్రియాప్స్, సృజనాత్మక రైతుల విశిష్టమైన సేవలను ఏరువాక ఫౌండేషన్ గుర్తించి అవార్డును అందిస్తుందన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో మేడ్చెల్‌లోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ ధూలపల్లిలో జరిగే కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు.

సైబర్ మోసాల పై అవగాహన

మందమర్రి, జనవరి 12: మందమర్రి ఏరియాలోని ఉద్యోగులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని డీజీఎం(ఐటీ) కార్పొరేట్ శ్రీనివాసరావు సూచించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్, ఓటీపీ నంబర్లు చెప్పవద్దన్నారు. సైబర్ మోసాలను అరికట్టడం కోసం మినిస్ట్రీ ఆఫ్ కోల్, మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జాతీయ సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గనుల హెచ్ఓడీలు, ఏజెంట్‌లు, పీవోలు పాల్గొన్నారు.

ఓపెన్‌కాస్టు గనిపై గేట్ మీటింగ్

జైపూర్, జనవరి 12: శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారం ఓపెన్‌కాస్టు గనిపై శుక్రవారం ఐఎన్‌టీయూసీ నాయకులు గేట్‌మీటింగ్ నిర్వహించారు. భరోసా యాత్ర లో భాగంగా నిర్వహించిన సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శంకర్‌రావు మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘంగా కార్మికుల పక్షాన ఉండి ఎన్నికల హామీల అమలుకోసం పోరాడుతామని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు శ్యాం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ స్వామి, జాతీయ సమితి సభ్యుడు భీంరావు, కేంద్రకమిటీ నాయకుడు శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు వెంకటస్వామి, రమేశ్, ఫిట్ కమిటీ నాయకుడు రాంచందర్ పాల్గొన్నారు.

ఎస్‌డీఎల్ యంత్రాలను తొలగించాలి

కాసిపేట, జనవరి 12 : సింగరేణి గనుల్లో కాలం చెల్లిన ఎస్‌డీఎల్ యంత్రాలను తొలగించి, కొత్త ఎస్‌డీఎల్ యంత్రాలను తేవాలని, ఎస్‌డీఎల్ ఆపరేటర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్ శుక్రవారం కాసిపేట 1వ గని మేనేజర్ అల్లావుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. నూతన యంత్రాలను తెచ్చి లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి రాజేందర్, సంపత్, రవీందర్, రఘు, రాము, దామోదర్, అనిల్, కుమారస్వామి, సారయ్య, తిరుపతి, శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తో ఓసీసీ ప్రెసిడెంట్ సమావేశం

కాసిపేట, జనవరి 12 : హైదరాబాద్‌లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్రెసిడెంట్ సత్య ప్రతాపశర్మ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, లోడింగ్ కార్మికులు సతీశ్, కృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

తాండూర్ జనవరి 12 : సంక్రాతి సెలవులకు సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకు, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాండూర్ సీఐ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు పెట్రోలింగ్, వాహన తనిఖీలు, పూర్వపు నేరస్తులను బైండోవర్ చేస్తున్నామన్నారు. తాండూర్, భీమిని, కన్నెపల్లి పరిధిలోని ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అప్‌డేట్స్ పెట్టవద్దని తెలిపారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తే చోరీల నియంత్రణ సాధ్యమవుతుందని చెప్పారు.

పోలీసుల సూచనలు పాటించాలి

శ్రీరాంపూర్, జనవరి 12: శ్రీరాంపూర్ సర్కిల్ పరిధిలోని జైపూర్, భీమారం, శ్రీరాంపూర్ ఏరియా ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని సీఐ రమేశ్ బాబు కోరారు. సంక్రాతి సందర్భంగా గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు ఉంచవద్దని తెలిపారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

జన్నారం, జనవరి 12 : యువత అన్ని రంగాల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సూచించారు. శక్రవారం శ్రీలంక కాలనీలో మల్టీ మీడియా కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీఈవో సుధాకర్ ఇస్తున్న మల్టీ మీడియా క్రియేషన్‌లో శిక్షణ పొందితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ముజఫర్‌అలీఖాన్, రాజశేఖర్, మోహన్‌రెడ్డి, ముత్యం సతీశ్, జాడి రాజన్న పాల్గొన్నారు.

తాళ్ల పేటలో క్రికెట్ పోటీలు

దండేపల్లి, జనవరి12: తాళ్లపేటలో సందెల శశాంక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదట బ్యాటింగ్ చేసిన మోడల్ కాలేజ్ బాయ్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో 82 పరుగులు చేయగా, తదుపరి బ్యాటింగ్ చేపట్టిన రాయల్ చాలెంజర్స్ జట్టు 83 పరుగులు చేసి విజయం సాధించారు. కార్యక్రమంలో కంది సతీశ్‌కుమార్, కాంతారావు, సాధిక్, సల్లు, ఆర్గనైజర్ సందెల వంశీ పాల్గొన్నారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్టు

కన్నెపల్లి, జనవరి 12 : కన్నెపల్లి సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం కోడి పందేలు ఆడడానికి వెళ్తున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. కన్నెపల్లి సబ్‌స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ఆటోను తనిఖీ చేయగా 2 పందెం కోళ్లు కనిపించాయన్నారు. దీంతో కోటేశ్, పెద్దపల్లి కోటేశ్, సాయికృష్ణ, ఆకాశ్‌ను విచారించగా వేమనపల్లి మండలం సూరారంలో కోడి పందేలు ఆడడానికి వెళ్తున్నామని తెలిపారన్నారు. వారి నుంచి పందెం కోళ్లు, రూ. 3650 , 4 సెల్‌ఫోన్‌లు, ఆటోను స్వాధీనం చేసుకుని, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 12: చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పతంగుల దుఖానాల్లో తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజాలను విక్రయించకూడదని సూచించారు. ఎఫ్ఎస్‌వో రేవతి, ఎఫ్‌బీవో రాజశేఖర్, ఎఫ్‌బీవో రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

జన్నారం, జనవరి 12 : రాంపూర్ శ్రీవేంకటేశ్వర ఆలయంలో శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ ఆలయాన్ని 26 ఏండ్ల క్రితం గ్రామానికి చెందిన డాక్టర్ రాజనర్సింగారావు(ఎన్ఆర్ఐ) నిర్మించారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరం కల్యాణానిన నిర్వహిస్తున్నారు. అలయ కమిటీ చైర్మన్ ప్రసాద్‌రావు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

లక్షెట్టిపేట, జనవరి 12: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు హరిగోపాల్ రావు, రమేశ్, నరేశ్, మధు, గంగన్న, వెంకటరమణ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దండేపల్లి, జనవరి 12: మండల కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

17 నుంచి పత్తి కొనుగోళ్లు

చెన్నూర్, జనవరి 12: చెన్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో సీసీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17నుంచిపత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్టు మార్కెట్ కమిటీ కార్యదర్శి రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల పత్తి రైతులు చెన్నూర్ పట్టణంలోని కొత్త మార్కెట్ కమిటీ యార్డుకు పత్తి వాహనాలను తీసుకొచ్చి తేమ శాతాన్ని పరీక్షించుకొని, టోకెన్ తీసుకొని పత్తి మిల్లులకు తీసుకెళ్లాలని సూచించారు. తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ఉదయం 8 .30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు వచ్చిన వాహనాలకు మాత్రమే టోకెన్ ఇస్తారన్నారు.

15 నుంచి రాష్ట్రస్థాయి పోటీలు

మంచిర్యాల అర్బన్, జనవరి 12 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ మోడల్ స్కూల్స్ ఈ నెల 15, 16, 17 తేదీల్లో జూనియర్ గర్ల్స్ అండర్ – 19 రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె శ్యా